ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
పశ్చిమ గోదావరి
జిల్లా వార్తలు
5
గురువారం 6 ఏప్రిల్ 2023

రంజాన్ వేళలు
ఇఫ్తార్ : గురువారం సా : 6.25
సహరి : శుక్రవారం ఉ : 4.35

ఉష్ణోగ్రతలు
భీమవరం
గరిష్ఠం : 34.0
కనిష్ఠం : 25.0

షాడో... కాంట్రాక్టర్

ఐదేళ్లుగా పురపాలక సంఘంలో హవా

పాలకొల్లు, ఏప్రిల్ 5: పాలకొల్లు పురపాలక సంఘంలో ఒక షాడో కాంట్రాక్టర్ బినామి పేర్లతో పనులు చేస్తూ బిల్లులు దండుకుంటున్న వైనం చర్చనీయాంశంగా మారింది. పురపాలక సంఘ ఉద్యోగి ఒకరు రెండేళ్లుగా బినామీ పేర్లతో కాంట్రాక్టు పనులు దక్కించుకుని ఆయా పనులకు బిల్లులు పొందుతున్నట్లు పలువురు కాంట్రాక్టర్లు ఆరోపిస్తున్నారు. సదరు ఉద్యోగి ఐదేళ్లుగా స్థాన చలనం లేకుండా పురపాలక సంఘంలోనే తిష్ట వేసి కేవలం ఒకరిద్దరు కాంట్రాక్టర్లకే పనులు ఇస్తూ ఆ పనులకే తక్షణ ప్రాతిపదికన బిల్లులు పొందుతున్నట్లు సమాచారం.

1.50 కోట్ల బకాయిలు

కరోనా సమయంలో చేపట్టిన వివిధ పనులకు ఇప్పటికి సుమారు రూ.కోటి 50 లక్షలు కాంట్రాక్టర్లకు పురపాలక సంఘం బకాయి ఉన్నట్లు తెలుస్తున్నది. ఇవి ఇలా ఉండగా తాజాగా చేపట్టిన కొన్ని పనులకు మాత్రమే పురపాలక సంఘంలో బిల్లులు అవుతున్నట్లు

బినామీ పేరుతో పనులు
చేసిన పనులకు వెంటనే బిల్లులు చెల్లింపు
ఆ.. ఉద్యోగికి రాజకీయ అండ
విజిలెన్స్ అధికారులు దృష్టి పెట్టాలి

చెబుతున్నారు. కోట్లాది రూపాయల బకాయిలు చెల్లించకుండా ఒక ఉద్యోగి షాడో కాంట్రాక్టర్‌గా మారి చేపట్టిన పనులకు మాత్రమే బిల్లులు పొందుతుండటం పట్ల పలువురు కాంట్రాక్టర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కరోనా సమయంలో తక్షణ ప్రాతిపదికన చేపట్టిన పనులు సైతం బిల్లులు చెల్లించకుండా అనుకూల కాంట్రాక్టర్‌కే బిల్లులు ఇప్పిస్తుండటం విమర్శలకు దారితీస్తోంది. రెండేళ్ల కాలంలో సుమారు రెండు కోట్ల రూపాయలు మేరకు పనులను షాడో కాంట్రాక్టరే దక్కించుకున్నట్లు సమాచారం

సొమ్ములు మిగిలే పనులకే..

పురపాలక సంఘ సాధారణ నిధులతో పాటు గడపగడపకు అభివృద్ధి పనులు ఇంకా వివిధ రూపాలలో వస్తున్న గ్రాంట్‌లకు సైతం అనుకూల వర్గీయులకు షాడో కాంట్రాక్టర్ అప్పగిస్తూ ఆయా పనులకు బిల్లులు పొందడంపై పురపాలక సంఘ ఉద్యోగుల్లోనే చర్చ జరుగుతోంది. కాగా పట్టణంలో ఒక వైపు పారిశుధ్యం క్షీణిస్తుండగా మరో వైపు వేసవి నీటి ఎద్దడి మొదలైందని పట్టణ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. శివారు ప్రాంతాల్లో ఇప్పటికే నీటి ఎద్దడి మొదలైంది. చిత్తడి ప్రాంతాల్లోనూ పట్టణ శివారు ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. మరో వైపు పారిశుధ్యం పూర్తిగా క్షీణించడంతో పట్టణంలో పగలు సైతం దోమల బెడద తీవ్రమైంది. సమస్యలు ఇలా ఉండగా ఒక ఉద్యోగి షాడో కాంట్రాక్టర్ అవతారం ఎత్తి కేవలం సొమ్ములు మిగిలే పనులకే అభివృద్ధి పేరుతో నిధులు కేటాయిస్తూ టెండర్లు పిలవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ షాడో కాంట్రాక్టర్ వ్యవహారంపై పురపాలక సంఘ ప్రత్యేకాధికారి దృష్టి పెట్టాలని కోరుతున్నారు.

పసిడి పరుగు

నాలుగేళ్లలో బంగారం ధర రెట్టింపు
2019లో గ్రాము రూ.3,200..
నేడు రూ.6,200

నరసాపురం, ఏప్రిల్ 5: పసిడి పరుగులు తీస్తోంది. కనకవర్షం కురుపిస్తోంది. నాలుగేళ్లలో ధర రెట్టింపు అయింది. గడిచిన 50 ఏళ్లలో పెరిగిన ధర ఒక ఎత్తయితే నాలుగేళ్లలో పెరిగిన ధర దాన్ని బీట్ చేసింది. కొవిడ్ కారణంగా అన్ని రంగాలు సంక్షోభంలో కూరుకుపోయాయి. బ్యాంకు వడ్డీలు తగ్గాయి. రియల్ ఎస్టేట్ ఢమాల్ అయింది. కానీ బంగారం మాత్రం దూసుకుపోయింది. బుధవారం నాడు పది గ్రాముల బిస్కట్ బంగారం రూ.62 వేలకు చేరింది. ధర ఇదే విధంగా పెరిగితే త్వరలో రూ.70 వేలకు చేరే అవకాశం ఉందని బులియన్ వర్గాలు పేర్కొంటున్నాయి.

పెరిగిన ధరతో షాపులు వెలవెల

ప్రస్తుతం బులియన్ మార్కెట్‌కు మంచి డిమాండ్. అయితే ధర రోజు రోజుకు పెరుగుతుండటంతో మార్కెట్ వెలవెలబోతోంది. గడిచిన వారంలో పసిడి ధర గ్రాముకు రూ. 200పైనే పెరిగింది. గత నెలలో చాలాకాలం గ్రాము బంగారం రూ.5400 నుంచి రూ.5900 మధ్యనే ఉంది. అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితుల ప్రభావం బులియన్ మార్కెట్‌పై చూపింది. దీంతో ఇన్వెస్టర్ల పెట్టుబడులు పెరగడంతో ధర ఆకాశాన్ని అంటింది. జిల్లాలో నరసాపురం, భీమవరం, తణుకు, టీపీగూడెం పట్టణాల్లో అత్యధికంగా బంగారం దుకాణాలు ఉన్నాయి. అయితే ఎక్కువ వ్యాపారం నరసాపురంలోనే సాగుతుంది. దాదాపు ఇక్కడ 150 వరకు జ్యూయలరీ షాపులున్నాయి. ప్రస్తుతం ధర ఆల్‌టైం రికార్డులో ఉండటంలో వినియోగ దారులు కొనుగోలు విషయంలో ఆచితూచి వ్యవహరిస్తున్నారు. రానున్న రోజుల్లో ధర మరింత తగ్గ తుందన్న ఆశతో అవసరం ఉన్నా ఆ స్థాయిలో కొనుగోలు చేయడం లేదు. దీంతో జ్యూయలరీ షాపుల్లో సందడి కనిపించడం లేదు. దీనికి తగ్గట్టు వెండి కూడా దూసుకుపోతోంది. గత నెలలో కేజీ రూ.68 వేల మధ్య చాలాకాలం నిలకడగా ఉన్న ధర పసిడితో పోటీ పడుతోంది. బుధవారం కేజీ వెండి రూ.73 వేలకు చేరింది.

గడిచిన పదేళ్లలో బంగారం (బిస్కట్) ధర పెరుగుదల

సంవత్సరం	గ్రాము ధర
2013	రూ.2,920
2014	రూ.2,800
2015	రూ.2,634
2016	రూ.2,862
2017	రూ.2,900
2018	రూ.3,000
2019	రూ.3,200
2020	రూ.3,500-4200
2021	రూ.4,800
2022	రూ.5,300
2023	రూ.6,200 (ఏప్రిల్ 5)

ఈ ప్రభుత్వంలో ఎస్సీ, బీసీలకు అన్యాయం

ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల, ఎమ్మెల్సీ అంగర
దొడ్డిపట్ల నుంచి యలమంచిలి వరకూ
సామాజిక చైతన్య పాదయాత్ర

యలమంచిలి, ఏప్రిల్ 5: జగన్ ప్రభుత్వ నాలుగేళ్ల పాలనలో ఎస్సీ, బీసీ కార్పొరేషన్లను నిర్వీర్యం చేయడంతో ఎస్సీ, బీసీల అభివృద్ధి కుంటుపడిందని ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్‌లు పేర్కొన్నారు. మండలంలోని దొడ్డిపట్లలో నిమ్మల ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రాం జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. జగ్జీవన్‌రాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. టీడీపీ శ్రేణులతో కలిసి దొడ్డిపట్ల నుంచి ఇలపకుర్రు, కట్టుపాలెం,శిరగాలపల్లి, మేడపాడు గ్రామాల మీదుగా యలమంచిలి వరకూ సామాజిక చైతన్య పాదయాత్ర చేశారు. ఆయా గ్రామాల కూడళ్ల వద్ద మహిళలు, ప్రజలు పాదయాత్రకు ఘన స్వాగతం పలికి హారతులిచ్చారు. నిమ్మల మాట్లాడుతూ జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యంగా దళితులు, బలహీన వర్గాలపై యధేచ్ఛగా దాడులు, అత్యాచారాలు, హత్యలు, జరుగుతుంటే ప్రభుత్వం కనీసం పెదవి విప్పడం లేదన్నారు. వైసీపీ ప్రభుత్వం దళితులకు సంబంధించిన 27 పథకాలను రద్దు చేసి వారి సంక్షేమాన్ని గాలి కొదిలేశారన్నారు. అంబేద్కర్ విదేశీ విద్యను ఎగ్గొట్టడమే కాక ఆయన పేరును సైతం తొలగించి పథకానికి జగన్ తన పేరు పెట్టుకోవడం అంటే దళితుల పట్ల జగన్ చిన్నచూపుకు నిదర్శనమన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు ఉన్న 34 శాతం రిజర్వేషన్‌ను జగన్ 24 శాతానికి తగ్గించి బీసీలను మోసగించారని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల్లో చైతన్యం కలిగించడమే పాదయాత్ర లక్ష్యమన్నారు. మామిడిశెట్టి పెద్దిరాజు, నారిన సత్తిబాబు, బోనం నాని, రుద్రరాజు సత్య నారాయణరాజు, పీతల శ్రీను, బొప్పన హరికిషోర్, ఆరుమిల్లి చిన్ని, పెచ్చెట్టి వెంకటేశ్వరరావు, మాతా రత్నంరాజు, ఆరుమిల్లి చిన్ని, తాళ్ల నాగరాజు, చిలుకూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఇలపకుర్రులో సామాజిక చైతన్య పాదయాత్ర చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల, ఎమ్మెల్సీ అంగర, టీడీపీ శ్రేణులు

కలెక్టరేట్‌లో జగ్జీవన్‌రామ్‌చిత్రం పటం వద్ద నివాళులర్పిసున్న కలెక్టర్ ప్రశాంతి, జేసీ ఇతర అధికారులు

భావితరాలకు స్ఫూర్తి జగ్జీవన్ రామ్

భీమవరం అర్బన్, ఏప్రిల్ 5: బాబూ జగ్జీవన్ రామ్ కేంద్ర మంత్రిగా ఉన్న కాలంలో అనేక సంస్కరణలు, చట్టాలను తీసుకురావడంలో కీలకపాత్ర పోషించారని జిల్లా కలెక్టర్ ప్రశాంతి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ 116 జయంతి నిర్వహించారు. కలెక్టర్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహానీయుల విజయాలు భావితరాలకు స్ఫూర్తిగా నిలవాలన్నారు. విద్య, సమాన హక్కులు, మగవారితో పాటు స్త్రీలకు సమాన వేతనం అందించేందుకు పోరాడిన వ్యక్తి అని, షెడ్యూల్ కులాల వారికి రాజ్యాంగం కల్పించిన హక్కులను పూర్తిస్థాయిలో అందేందుకు కృషి చేసిన మహన్నత వ్యక్తి అని అన్నారు. జాయింట్ కలెక్టర్ జేవీ మురళీ మాట్లాడుతూ 40 సంవత్సరాల కాలంలో కార్మిక, వ్యవసాయ, రైల్వే, డిఫెన్స్ శాఖల్లో కేంద్ర మంత్రిగా పనిచేయడంతో పాటు, భారత ఉప ప్రధానిగా కూడా పనిచేశారన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి కె.కృష్ణవేణి, ఎంబీసీ చైర్మన్ పెండ్ర వీరన్న, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శోభా రాణి, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటరమణ, జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ వెల్ఫేర్ యూనిట్ హాస్పిటల్‌ను ప్రారంభిస్తున్న ఎస్పీ దంపతులు

భీమవరంలో పోలీస్ వెల్ఫేర్ హాస్పిటల్ ప్రారంభం

పోలీస్ కుటుంబాలకు ఎంతో మేలు : ఎస్పీ రవిప్రకాశ్

భీమవరం క్రైమ్, ఏప్రిల్ 5 : పోలీసులకు, వారి కుటుంబాలకు వైద్య పరమైన సేవలు అందించేందుకు పోలీస్ శాఖ ముందుంటుందని జిల్లా ఎస్పీ రవిప్రకాశ్ అన్నారు. భీమవరం డీఎస్పీ కార్యాలయం వెనుక ఉన్న పాత పోలీస్ క్వార్టర్స్‌లో ఎస్పీ సతీమణి కోమలిదేవి చేతుల మీదుగా పోలీస్ వెల్ఫేర్ యూనిట్‌ను బుధవారం ప్రారంభించారు. ఎస్పీ మాట్లాడుతూ సిబ్బంది ఆర్యోగ సంరక్షణ దృష్టిలో ఉంచుకొని పోలీస్ వెల్ఫేర్ హాస్పటల్‌ను ప్రారంభించామన్నారు. ఇందులో నాలుగు పడకలు, ఒక గవర్నమెంట్ డాక్టర్, ఇతర పారా మెడికల్ సిబ్బంది, మందులు అందుబాటులో ఉంటాయన్నారు. త్వరలో సిబ్బంది సౌకర్యార్థం సెంట్రల్ పోలీస్ క్యాంటీన్ కూడా అందుబాటులో తీసుకురానున్నట్లుగా తెలిపారు. అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఏవీ సుబ్బరాజు, సెబ్ అడిషనల్ ఎస్పీ రవికుమార్, డీఎస్పీ శ్రీనాథ్, డీఎంహెచ్‌వో మహేశ్వర రావు, సీఐలు కృష్ణకుమార్, శ్రీకాంత్, ఎస్ఐలు అప్పారావు, రాంబాబు, వెంకట్, సిబ్బంది పాల్గొన్నారు.

అద్దె బస్సులు కావలెను

టెండర్లకు ఆర్టీసీ ఆహ్వానం

(భీమవరం-ఆంధ్రజ్యోతి)

జిల్లాలో ఆర్టీసీ కొత్తగా 11 బస్సులు అద్దె ప్రాతిపదికన ప్రవేశపెట్టేందుకు టెండర్లకు ఆర్టీసీ అధికారులు ప్రకటించారు. ఆసక్తిగల బిడ్డర్లు ఆర్టీసీ ఇ-కామర్స్ పోర్టల్ ఎంఎస్టీసీలో నమోదు చేసుకుని టెండరు దరఖాస్తులు పొందవచ్చు. బిడ్లను ఈనెల 5 తేదీ ఉదయం 5 నుంచి ఈనెల 26వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు దాఖలు చేసేందుకు అవకాశం ఉంది. రివర్స్, టెండరింగ్ ప్రక్రియను వచ్చేనెల 3 ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహిస్తారు. అద్దె బస్సులు ప్రవేశపెట్టే రూట్లు, బస్సుల ప్రమాణాలు, ఇతర వివరాల కోసం ఆర్టీసీ వెబ్సైట్లో అందుబాటులో ఉంచినట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి వీరయ్య చౌదరి తెలిపారు. జిల్లాలో పల్లెవెలుగు 5, ఎక్స్‌ప్రెస్ 1, ఆల్ట్రా పల్లెవెలుగు 4, స్లీపర్ నాన్ ఏసీ 1 బస్సులు అవసరమని అధికారులు ప్రకటించారు.

డిపోల వారీగా రూట్ల వివరాలు

భీమవరం డిపోకు 7 బస్సులు అవసరం కాగా పల్లె వెలుగు బస్సులు రెండు, భీమవరం నుంచి జంగారెడ్డిగూడెం రూట్‌లో నడిపేందుకు అల్ట్రా పల్లె వెలుగు ఒకటి, భీమవరం నుంచి రాజమహేంద్రవరం రూట్‌కు 2, భీమవరం నుంచి ఏలూరు రూట్‌కు రెండు బస్సులు అవసరమని నిర్ణయించారు. భీమవరం నుంచి బీహెచ్ఈఎల్ నడిపేందుకు నాన్ ఏసీ స్లీపర్ బస్సు ఒకటి కావాల్సి ఉంది. నరసాపురం డిపోకు సంబంధించి నర్సాపురం నుంచి ఏలూరు రూట్‌లో నడిపేందుకు ఎక్స్‌ప్రెస్ సర్వీస్ ఒక బస్సు కావలసి ఉంది. తాడేపల్లిగూడెం డిపోకు సంబంధించి తాడేపల్లిగూడెం నుంచి జంగారెడ్డిగూడెం రూట్‌లో పల్లెవెలుగు సర్వీసుల కింద నడిపేందుకు రెండు బస్సులు, తణుకు డిపోకు సంబంధించి తణుకు నుంచి రాజమహేంద్ర వరం రూట్‌లో పల్లెవెలుగు కింద నడిపేందుకు ఒక బస్సు అవసరం ఉందన్నారు. వివరాలకు మీ దగ్గరలోని డిపో మేనేజర్ కార్యాలయంలో తెలుసుకోవచ్చునని వీరయ్యచౌదరి తెలిపారు.

కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్ : నం. 27, BKC, C-27, G-బ్లాక్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (E), ముంబై-400 051.
శాఖ కార్యాలయం: డోర్ నం. 29-4-19, గ్రౌండ్ ఫ్లోర్, కోదండరామి రెడ్డి స్ట్రీట్, P.B.No. 305, రెహమాన్ పార్క్ ఎదురుగా, గవర్నర్ పేట, విజయవాడ-520002, కృష్ణా జిల్లా.

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) ప్రొవిజన్‌తో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల విక్రయానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ ("ది సెక్యూర్డ్ క్రెడిటార్") కు తనఖా పెట్టిన / చార్జ్ చేసినట్టి, సెక్యూర్డ్ క్రెడిటార్, అధీకృత అధికారియే 18-11-2021న బాంధనప్రాయ స్వాధీనం చేసుకొనబడినట్టి దిగువ వివరించిన స్థిరాస్తులు "ఎక్కడ ఎలా ఉన్నది ఉన్నది అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అదే" "ఏది అక్కడ ఉంటే అదే మరియు "ఎటువంటి అవలంబన లేని" ప్రాతిపదికన 1) శ్రీమతి గొలుగూరి లక్ష్మి పార్వతి, నివాసం: హెచ్‌ఐజి-103, ఎ1, హౌసింగ్ బోర్డ్ కాలనీ, స్ట్రీట్ నం.7, భీమవరం-534201. 2) శ్రీ గొలుగూరి వెంకట రెడ్డి, నివాసం: హెచ్‌ఐజి-103, ఎ1, హౌసింగ్ బోర్డ్ కాలనీ, స్ట్రీట్ నం.7, భీమవరం-534201. 3) శ్రీ గొలుగూరి నాగ వెంకట సూర్య సత్య నారాయణ రెడ్డి, నివాసం: డి.నం.26-8-28, శిరిడి సాయి అపార్ట్‌మెంట్, 2వ అంతస్తు, బలుసుమూడి శివా రావు పేట, భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా-534202. 4) గొలుగూరి రామ కృష్ణ రెడ్డి, నివాసం: డి.నం.26-8-28, శిరిడి సాయి అపార్ట్‌మెంట్, 2వ అంతస్తు, బలుసుమూడి శివా రావు పేట, భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా. 5) ఎమ్ఎస్. గొలుగూరి రాధ, నివాసం: డి.నం.26-8-28, శిరిడి సాయి అపార్ట్‌మెంట్, 2వ అంతస్తు, బలుసుమూడి శివా రావు పేట, భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా-534202. 6) శ్రీ వేద (శ్రీను, డి.నం.4-109, మలమపల్లి గూడెం-521344. 7) మెస్సర్స్ రెడ్డి అండ్ రెడ్డి ఆటోమొబైల్స్, దీని ప్రొప్రైటర్ వహించు భాగస్వామి శ్రీ గొలుగూరి రామ కృష్ణ రెడ్డి, 8) మెస్సర్స్ రెడ్డి అండ్ రెడ్డి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, దీని ప్రొప్రైటర్ వహించు మేనేజింగ్ పార్టనర్ శ్రీ గొలుగూరి వెంకట రెడ్డి. నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు ఉన్న బకాయి 04-04-2023 నాటికి **రూ.5,20,27,669.29** పైసలు (రూపాయలు ఐదు కోట్ల ఇరవై లక్షల ఇరవై ఏడు వేల ఆరు వందల అరవై తొమ్మిది మరియు ఇరవై తొమ్మిది పైసలు మాత్రమే) మరియు 05.04.2023 నుండి వర్తింపుతో తదుపరి వడ్డీలు, వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చులతోపాటు రాబట్టుకొనుటకు ఇ-వేలం ద్వారా 10-05-2023న విక్రయించబడునని ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) / తనఖాదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి అందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. ఆస్తుల వివరణకు సంబంధించిన వివరాలు, రిజర్వ్ ధర (ఆంతకంటే తక్కువకు ఆస్తులు విక్రయించబడవు) మరియు బయానా దిగువ పట్టికలో మరింత స్పష్టంగా తెలుపబడినవి.

ఖాతా నంబరు	క్లయింట్ పేరు	04.04.2023 నాటికి రుణ బకాయిల మొత్తం రూ.
4612661314	గొలుగూరి లక్ష్మి పార్వతి	7588508.00
7807FL0100000006	గొలుగూరి లక్ష్మి పార్వతి	513577.10
7807TL0100000099	గొలుగూరి లక్ష్మి పార్వతి	13922374.14
6811945899	గొలుగూరి నాగ వెంకట సూర్య సత్య నారాయణ రెడ్డి	7588508.00
7807FL0100000005	గొలుగూరి నాగ వెంకట సూర్య సత్య నారాయణ రెడ్డి	513591.53
7807TL0100000101	గొలుగూరి నాగ వెంకట సూర్య సత్య నారాయణ రెడ్డి	6956006.57
4712688037	గొలుగూరి వెంకట రెడ్డి	7588508.00
7807FL0100000004	గొలుగూరి వెంకట రెడ్డి	513593.53
7807TL0100000100	గొలుగూరి వెంకట రెడ్డి	6843002.42

లాట్ నం. 1

ఆస్తి వివరణ	గొలుగూరి వెంకట రెడ్డికి చెందిన ఆస్తి (దాక్యుమెంట్ నం.3473/2011 కలిగిన రిజిస్ట్రర్ సేల్ డీడ్ తేది 18.07.2011 క్రింద కవర్ చేయబడిన ఆస్తి): పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం, ఎన్ఆర్‌టీ మరియు డిఆర్‌టీ యొక్క భీమవరం అధికార పరిధిలోని ఆర్ఎస్ నం.225/2 (డి.నం.4-1-81 సమీపాన) వద్ద గల వ్యవసాయేతర ఆస్తి స్థలం యావత్తు, ఎ.3-54 సెంట్ల మొత్తంలో పశ్చిమం వైపున ఎ.1-73 సెంట్ల మొత్తంలో ఎ.1-23 సెంట్ల పశ్చిమం వైపున ఎ.0-10 సెంట్లు విస్తీర్ణం. సరిహద్దులు: తూర్పు : వి. వెంకట రాజు భూమి, దక్షిణం: ఉమ్మడి హద్దు, పశ్చిమం: పి.దిగ్విజ్‌పుల రాజు మరియు ఇతరుల భూమి, ఉత్తరం: గారి భుజంగ వేణి భూమి, అన్ని అనుభోగ హక్కులు మొదలగు వాటితో మరియు 404.7 చ.మీటర్లకు సమానమైన 484 చ.గజాలకు సమానమైన స్థలం ఎ.0-10 సెంట్ల ఇస్తర్ణం గల పై అన్ని సరిహద్దులతో. ప్రస్తుత భవనాలు మరియు కట్టడాలు దానిపై ఉన్నవి మరియు భవనాలు మరియు నిర్మాణాలతో అదేవిధంగా ప్రస్తుత మరియు భవిష్యత్‌లోని భూమికి జతపరచబోయే లేదా స్థాపించిన శాశ్వత కట్టడాలు లేదా భూమికి జతపరచబడిన అన్ని, ఏసమయంలోనైనా దానిపై నిర్మించబడినవి/స్థాపించబడిన నిర్మాణాలతో అస్తి.
స్వాధీనతా తేది	18 నవంబర్, 2021
రిజర్వ్ ధర (రూ.)	**రూ.61,00,000/-** (రూపాయలు అరవై ఒక్క లక్షలు మాత్రమే)
బయానా	రూ.6,10,000/- (రూపాయలు ఆరు లక్షల పది వేలు మాత్రమే)
అమ్మకం ప్రకటన ప్రచురణ తేది	06 ఏప్రిల్ 2023
వేలం తేది	10 మే, 2023

లాట్ నం. 2:

ఆస్తి వివరణ	గొలుగూరి వెంకట రెడ్డికి చెందిన ఆస్తి (దాక్యుమెంట్ నం.3474/2011 కలిగిన రిజిస్ట్రర్ సేల్ డీడ్ తేది 18.07.2011 క్రింద కవర్ చేయబడిన ఆస్తి): పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం, ఎన్ఆర్‌టీ మరియు డిఆర్‌టీ యొక్క భీమవరం అధికార పరిధిలోని ఆర్ఎస్ నం.225/2 (డి.నం.4-1-36 సమీపాన) వద్ద గల వ్యవసాయేతర ఆస్తి స్థలం యావత్తు, ఎ.3-54 సెంట్ల మొత్తంలో పశ్చిమం వైపున ఎ.1-73 సెంట్ల మొత్తంలో ఎ.1-23 సెంట్ల పశ్చిమం వైపున ఎ.0-10 సెంట్లు విస్తీర్ణం. సరిహద్దులు: తూర్పు : నడింపల్లి మల్లిశ్వరి భూమి, దక్షిణం: ఈ భూమిలో జోవ, పశ్చిమం: కలిదిండి సత్యనారాయణ రాజు భూమి, ఉత్తరం: గారి భుజంగ వేణి భూమి, అన్ని అనుభోగ హక్కులు మొదలగు వాటితో మరియు 404.7 చ.మీటర్లకు సమానమైన 484 చ.గజాలకు సమానమైన స్థలం ఎ.0-10 సెంట్ల విస్తీర్ణం గల పై అన్ని సరిహద్దులతో. ప్రస్తుత భవనాలు మరియు కట్టడాలు దానిపై ఉన్నవి మరియు భవనాలు మరియు నిర్మాణాలతో అదేవిధంగా ప్రస్తుత మరియు భవిష్యత్‌లోని భూమికి జతపరచబోయే లేదా స్థాపించిన శాశ్వత కట్టడాలు లేదా భూమికి జతపరచబడిన అన్ని, ఏసమయంలోనైనా దానిపై నిర్మించబడినవి/స్థాపించబడిన నిర్మాణాలతో అస్తి.
స్వాధీనతా తేది	18 నవంబర్, 2021
రిజర్వ్ ధర (రూ.)	**రూ.61,00,000/-** (రూపాయలు అరవై ఒక్క లక్షలు మాత్రమే)
బయానా	రూ.6,10,000/- (రూపాయలు ఆరు లక్షల పది వేలు మాత్రమే)
అమ్మకం ప్రకటన ప్రచురణ తేది	06 ఏప్రిల్ 2023
వేలం తేది	10 మే, 2023

లాట్ నం. 3 :

ఆస్తి వివరణ	కేతు శ్రీనుకి చెందిన ఆస్తి (దాక్యుమెంట్ నం.2982/204 కలిగిన రిజిస్ట్రర్ సేల్ డీడ్ తేది 26.05.2014 క్రింద కవర్ చేయబడిన ఆస్తి): పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం, ఎన్ఆర్‌టీ మరియు డిఆర్‌టీ యొక్క భీమవరం అధికార పరిధిలోని పెదఅమిరాం గ్రామం లోని ఆర్ఎస్ నం.392 లోని జిరాయితీ వద్ద గల వ్యవసాయేతర ఆస్తి స్థలం యావత్తు, ఎ.1-25 సెంట్ల మొత్తంలో ఎ.0-45 సెంట్ల విస్తీర్ణం. సరిహద్దులు: తూర్పు : ఈ రోజు బొడ్డుజడలకు విక్రయించిన భూమి, దక్షిణం : ఫుంత, పశ్చిమం: ఈ రోజున యం.వి.రాజుకు విక్రయించిన భూమి, ఉత్తరం : గ్రంధి పార్థసారథి చెందిన భూమి. అన్ని అనుభోగ హక్కులు మొదలగు వాటితో మరియు 0-182 హెక్టార్లకు సమానమైన ఎ.0-45 సెంట్ల విస్తీర్ణం గల పై అన్ని సరిహద్దులతో. ప్రస్తుత భవనాలు మరియు కట్టడాలు దానిపై ఉన్నవి మరియు భవనాలు మరియు నిర్మాణాలతో అదేవిధంగా ప్రస్తుత మరియు భవిష్యత్‌లోని భూమికి జతపరచబోయే లేదా స్థాపించిన శాశ్వత కట్టడాలు లేదా భూమికి జతపరచబడిన అన్ని, ఏసమయంలోనైనా దానిపై నిర్మించబడినవి/స్థాపించబడిన నిర్మాణాలతో అస్తి
స్వాధీనతా తేది	18 నవంబర్, 2021
రిజర్వ్ ధర (రూ.)	**రూ.76,50,000/-** (రూపాయలు డెబ్భై ఆరు లక్షల యాభై వేలు మాత్రమే)
బయానా	రూ.7,65,000/- (రూపాయలు ఏడు లక్షల అరవై ఐదు వేలు మాత్రమే)
అమ్మకం ప్రకటన ప్రచురణ తేది	06 ఏప్రిల్ 2023
వేలం తేది	10 మే, 2023

ఇ-వేలం ద్వారా స్థిరాస్తుల అమ్మకం నియమనిబంధనలు :

1. లాట్ వారిగా మాత్రమే ఆస్తులు విక్రయించబడును.
2. ఆస్తి తనిఖీ : ఆసక్తి కలిగిన పార్టీలు ఆస్తిని 06.04.2023 నుండి 09.05.2023 వరకు ఉ.11.00 గం. నుండి మ.4.00 గం. మధ్యన తనిఖీ చేసుకొనవచ్చును.
3. బయానా దాఖలుకు ఆఖరి తేదీ మరియు సమయం: లాట్ నం.1,2&3 కొరకు: 09.05.2023న సా.5.00 గం.వరకు.
4. KMBL's ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ M/s ఆక్షన్ టైగర్, దీని కార్యాలయం అహ్మదాబాద్, గుజరాత్-380006, హెల్ప్ లైన్ నంబర్లు శ్రీ ప్రవీణ్ కుమార్ ఫోన్ నంబర్లు 7961200515/9722778828 మరియు హెల్ప్‌లైన్ మెయిల్ ఐడి sales@AuctionTiger.net, వెబ్‌పోర్టల్ www.AuctionTiger.net ద్వారా "ఆన్‌లైన్ ఇ-వేలం/బిడ్డింగ్" ద్వారా మాత్రమే వేలం అమ్మకం ఉంటుంది.
5. ముగింపు సమయమునకు ముందు ఆఖరి ఐదు నిమిషాలలో బిడ్ చేయబడిన సందర్భంలో 5 (ఐదు) నిమిషాల కొరకు ఆటో-ఎక్స్‌టెన్షన్‌తో **10.05.2023న ఉ.11.00గం. నుండి మ.12.00 గం. వరకు లాట్ నం.1 కొరకు** వేలం అమ్మకం ఉంటుంది.
6. ముగింపు సమయమునకు ముందు ఆఖరి ఐదు నిమిషాలలో బిడ్ చేయబడిన సందర్భంలో 5 (ఐదు) నిమిషాల కొరకు ఆటో-ఎక్స్‌టెన్షన్‌తో **10.05.2023న ఉ.12.00గం. నుండి మ.1.00 గం. వరకు లాట్ నం.2 కొరకు** వేలం అమ్మకం ఉంటుంది.
7. ముగింపు సమయమునకు ముందు ఆఖరి ఐదు నిమి